**తెలంగాణ ప్రభుత్వం**

**జిల్లా సంక్షేమాధికారి , మహిళా శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ**

**వికారాబాద్ జిల్లా**

**<u>నోటిఫికేషన్ నెం .164/A /DWO/VKB/2026, తేదీ : 09.10.2026</u>**

వికారాబాద్ జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ పరిధిలోని ఐ సి డి ఎస్ ప్రొజెక్టులు(కోడంగల్, మర్పల్లి, పరిగి, తాండూర్, వికారాబాద్)లో ఖాళీగా ఉన్న మొత్తం(102) అంగన్వాడీ టీచర్లు పోస్టులు మరియు (162)అంగన్వాడీ ఆయా పోస్టుల భర్తీకి అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుంచి ఆన్ లైన్ దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి. డిస్ట్రిక్ట్ కలెక్టర్ శ్రీ. దీపక్ తివారి గారు తెలియజేయడం జరిగినది.

ప్రాజెక్ట్ ల వారీగా ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు: **1.** కోడంగల్ ప్రాజెక్టు లో అంగన్వాడీ టీచర్ల పోస్ట్ ఖాళీలు – 13, అంగన్వాడీ ఆయా పోస్ట్ ఖాళీలు- 31, **2.** మర్పల్లి అంగన్వాడీ టీచర్ల పోస్ట్ ఖాళీలు – 21, అంగన్వాడీ ఆయా పోస్ట్ ఖాళీలు – 14, **3.** పరిగి ప్రాజెక్టు లో అంగన్వాడీ టీచర్ల పోస్ట్ ఖాళీలు – 27, అంగన్వాడీ ఆయా పోస్ట్ ఖాళీలు – 78, **4.** తాండూర్ ప్రాజెక్టు లో అంగన్వాడీ టీచర్ల పోస్ట్ ఖాళీలు – 23, అంగన్వాడీ ఆయా పోస్ట్ ఖాళీలు – 28, మరియు **5.** వికారాబాద్ ప్రాజెక్టు లో అంగన్వాడీ టీచర్ల పోస్ట్ ఖాళీలు – 18, అంగన్వాడీ ఆయా పోస్ట్ ఖాళీలు – 11, మొత్తం జిల్లా లో అంగన్వాడీ టీచర్ల పోస్ట్ ఖాళీలు - 102, అంగన్వాడీ ఆయా పోస్ట్ ఖాళీలు – 162, మొత్తం 264 పోస్టులు కాలిగా ఉన్నాయి.

అంగన్వాడీ టీచర్లు మరియు అంగన్వాడీ ఆయా పోస్టులకు సంబంధించిన అర్హతలు, వయోపరిమితి, స్థానికత ,రిజర్వేషన్లు, ఎంపిక విధానం, నిబంధనలు మరియు ఇతర పూర్తి వివరాలు http://wdcw.tg.nic.in వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయి. అంగన్వాడి కేంద్రంనకు కేటాయించిన రిజర్వేషన్ ప్రకారం, ఆ రిజర్వేషన్ కు సంబంధించిన మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

**ముఖ్యమైన తేదీలు:** ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం: 10.10 .2026

ఆన్లైన్ దరఖాస్తుల చివరి తేదీ: 24.10 .2026 సాయంత్రం 5.00 గంటల వరకు.

అభ్యర్థులు http://wdcw.tg.nic.in వెబ్సైట్ ద్వారా మాత్రమే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవలెను.

ఆన్లైన్ దరఖాస్తు చేసిన అభ్యర్థులు, సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో 26.10.2026 నుండి 01.11 .2026 వరకు కార్యాలయ పనివేళలలో తమ దరఖాస్తుతో పాటు అవసరమైన ధృవీకరణ పత్రాలు గెజిటెడ్ అధికారితో ధృవీకరించిన (Attested) జిరాక్స్ ప్రతులను సమర్పించవలెను.

కేవలం ఆన్లైన్ ద్వారా సమర్పించిన దరఖాస్తులు మాత్రమే పరిగణనలోకి తీసుకోబడును.

ఈ నియామక ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్ను రద్దు చేయుటకు, సవరించుటకు, మార్పులు చేయుటకు లేదా అవసరమైన సూచనలు జారీ చేయుటకు జిల్లా కలెక్టర్ & చైర్మన్, వికారాబాద్ గారికి పూర్తి అధికారం కలదు.

ఏదైనా సమాచారం కోసం వారి వారి చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, కోడంగల్, మర్పల్లి, పరిగి, తాండూర్ మరియు వికారాబాద్ ను సంప్రదించగలరు.

9/10/26

జిల్లా సంక్షేమ శాఖ అదికారి
వికారాబాద్ జిల్లా

Sd/-
జిల్లా కలెక్టర్ /చైర్మన్
వికారాబాద్ జిల్లా